TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

హైదరాబాద్, 02.08.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం హిమాయత్‌నగర్, రోడ్ నంబరు 12 లోని 'చంద్రం' భవన్‌లో 133 వ చర్చగా "తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ అల్లం నారాయణ" గారితో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

ఇప్పటివరకూ ఏ రాష్ట్రం కూడా ఉద్యమం జరిగుతున్న సమయంలో విభజించలేదు. నెహ్రూ తర్వాత ఏ ప్రభుత్వం ఉన్నా ఉద్యమాలను అణచివేసింది. ఇలాంటివి జరుగుతాయనే బాబాసాహెబ్ అంబేద్కర్ ముందే ఆలొచిమచి ఆర్టికల్-3ని పొందుపరిచారు. అయినప్పటికీ రాష్ట్రాల డిమాండ్‌కై వచ్చిన ఉద్యమాలన్నింటినీ అణచివేసింది. ఎన్‌డిఎ ప్రభుత్వం ఒక సూత్రీకరణ ద్వారా ఇచ్చిన మూడు రాష్ట్రాల ఏర్పాటు సందర్భంలో కూడా తెలమగాణ ఉద్యమం యొక్క పరిస్థితి అదే. 6 దశఅబ్దాలుగా ఒక ధిక్కార భుమిగా ఉన్న ప్రాంతం అణచివేతకు గురైన ప్రాంతం, ఎంతటి అణచివేత ఉన్నా శాంతియుత ఉద్యమంగానే తెలంగాణ సమాజం ఉద్యమించింది. దీర్ఘకాలిక ఉద్యమంలో ఒక రాజకీయ పార్టీ ఏర్పాటు, మిగతా అన్ని సెక్షన్స్ యొక్క ప్రజలు (సకల జనులు) తెలంగానను సాధించుకునే పోరాటం చేశాయి. 2014, జూన్ 2 తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ కోసం పోరాడిన పార్టీ మన రాష్ట్రంలో మన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే పార్టీతోపాటు పోరాడిన మిగతా సెక్షన్స్ ప్రభుత్వంలో భాగమవుతాయా అంటే కొంతవరకూ కావచ్చు. మొత్తం కాలేక పోవచ్చు కానీ తెలంగాణ నవ నిర్మాణంలో యావత్ తెలంగాణ ప్రజానీకం భాగం కావాల్సి ఉంది. అప్పుడే ఈ 6 దశాబ్దాలుగా కన్న కలలు, ఆకాంక్షలు నెరవేరుతాయి.

భాషపైన, యాసపైన, సంస్కృతిపైన, జీవన విధానంపైన అనేక వివక్ష. తెలంగాణ వానికి పని చాతకాదుఈ 12 గం|| వరకూ లేవరు అన్నారు. మీకు మేం వ్యవసాయం, సంస్కృతి, జీవన విధానాన్ని నేర్పాం అన్నవారికి తెలంగాణ చరిత్ర, సంస్కృతి, జీవన విధానాన్ని చూపించే తెలంగాణ లేచి నిలబడి చూపించాలి. తెలంగాణ ఎంత గొప్ప అస్థిత్వం అంటే ఒకవైపు సమ్మక్క, సారలమ్మలను పూజిస్తాం. మరోవైపు కాకతీయులను పొగుడుతాం. కొమరం భీం పోరాటాన్ని చాటి చెప్తాం. నిజాం చేసిన మంచి పనులు చాటుతాం ఇంత గొప్ప అస్థిత్వం ఎక్కడా కన్పించదు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటం, భూమి పోరాటం, ఆతర్వాత ముల్కీ ఉద్యమం- గైర్ ముల్కీ హఠావో అనే నినాదం తెచ్చింది. ఆ ఉద్యమంలో ఆరుగురు తెలంగాణ వీరులు అమరులయ్యారు. ఆ తర్వాత 1969లో ఒక రాజ్యాంగ డిమాండ్ ఆర్టికల్-3 ఇచ్చిన హక్కు, ఒక ప్రజా పోరాటం ఉవ్వెత్తున ఎగసిపడింది. ప్రజాస్వామ్యం విధ్వంసం జరిగింది. దాని ఫలితాలే 1969 నుండి 1972 వరకూ జరిగిన పరిస్థితులే నక్సల్బరీ ఉద్యమం, జగిత్యాల-సిరిసిల్ల పోరాటాలు మీరు చూస్తే చిరంజీవి కానీ, రవి గానీ, నేను (అల్లం నారాయణ) గానీ మేమంతా ఉదాహరణలే. అది చరిత్ర తెలిసిన వారికి అర్థం అవుతాయి. ఆరోజు ఏ దోపిడీ వ్యవస్థ అయితే 1969 నుంచి అణచివేసిందో, ఏదైతే తెలంగాణ ఉద్యమాన్ని అవమాన పరిచిందో అవే శక్తులు తెలంగాణ మలి ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రయత్నించాయి. కానీ కేంద్రం భయపడింది. మలిదశ ఉద్యమం ఎటుపోతుందోనని భయపడి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ప్రజాస్వామిక డిమాండ్, రాజ్యాంగపరమైన డిమాండ్ విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేరి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది. ఇందులో పాల్గొన్న సకల జనులు-సకల అస్థిత్వాలు ఇవాళ ఎదురుచుస్తున్నాయి, ప్రశ్నిస్తున్నాయి. మాకేంటి అని నిలదీస్తున్నాయి. ఆ ఆకాంక్షలు నెరవేరడం ఇవాళ ప్రముఖ స్థానంలో నిలబడి ఉన్నాయి. దీనికి పరిష్కారం తెలంగాణ పునర్నిర్మాణంలో ఉద్యమ శక్తులన్నీ కలసి పాల్గొనడం అని వక్త అల్లం నారాయణగారు వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో టిఆర్‌సి ఛైర్మన్ వేదకుమార్, ఆర్ వెంకట్‌రెడ్డి, పూజారి నర్సింగరావు, డి. వేలాద్రి, జూలూరి గౌరీశంకర్, సజయ, ప్రకాష్, పాండురంగారావు, పిట్టల శ్రీశైలం, ముత్తయ్య,...తదితరులు పాల్గొన్నారు.